GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శనివారం 22-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ప్రజాపోరాటాలకు ప్రేరణ

- కమ్యూనిస్టుల ఐఖ్యతతోనే బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట
- మతోన్మాదాన్ని తరిమికొట్టకుంటే దేశం అదోగతి పాలు
- సహజ సంపదను కొల్లగొట్టే కుట్ర
- ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోమం
- మావోయిస్టుల హత్యలపై న్యాయవిచారణ జరపాలి
- ఐదు లక్షలమందితో ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ కూనంనేని, నెల్లికంటి




**కొత్తగూడెం (క్రైమ్ మిర్రర్):** మతోన్మాద ఆగడాలను అట్టుకట్ట వేయకుంటే దేశం అదోగతి పాలవుతుందని, మితిమీరుతున్న మత ఛాందస వాదాన్ని నిలువరించేందుకు కమ్యూనిస్టుల ఐఖ్యత అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం పిలునిచ్చారు. సిపిఐ శతవంసత ఉత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ నుండి ప్రారంభమైన ప్రచార జాత శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలంలోనికి ప్రవేశించింది. నాయకులగూడెం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమారి రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం సుజాతనగర్ మండలం మీదుగా కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కొత్తగూడెం పట్టణం పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో కూనంనేని, నెల్లికంటి మాట్లాడారు. దేశప్రజలపై మతజోక్యం నానాటికీ పెరిగిపోతోందని, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైన భారతావనిలో కులమాతల చిచ్చు రేపుతూ ఐఖ్యతకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఓట్లచోరికి పాల్పడుతూ బిజేపి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తోందని, దేశంలో ఓటాన్ అకౌంట్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు. సిపిఐది దేశంలో వందేళ్ల ఘన చరిత్ర అని, ఆ నాటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకంపై ఉన్న ఏకైక పార్టీ అని చెప్పారు. దేశస్వాతంత్ర్య సమరంలో ప్రజలను

మిగతా 2లో





2లో

## హైదరాబాద్ –బీజాపూర్ హైవే పై మరోసారి రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి, పలువురికి గాయాలు.

**క్రైమ్ మిర్రర్ (చేవెళ్ల )నవంబర్ 21:** హైదరాబాద్ బీజాపూర్ 163 హైవేపై మరోసారి రోడ్డు ప్రమాదం జరిగింది ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్నాయి ఈ సంఘటనలో . పలువురికి గాయాలు అయ్యాయి.

## నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రంలోని సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నూతనకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఋషి గంపల జానయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలని, రాళ్లు ,మట్టి పెల్లలు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. తేమశాతం 17 వచ్చేవరకు ఆరబెట్టిన ధాన్యం మాత్రమే కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం చెల్లించేటటువంటి మద్దతు ధర తో పాటు బోనస్ కూడా అందుతుంది అని అన్నారు.

# హైదరాబాద్ -బీజాపూర్ హైవే పై మరోసారి రోడ్డు ప్రమాదం

తాండూర్ ప్రాంతానికి చెందిన వంశీధర్ రెడ్డి %ూ/శీ% పాండురంగ రెడ్డి , వయస్సు 46 సం. దంత వైద్యుడు. తన కార్ కి ఆక్సిడెంట్ అయింది అని పోలీస్ వారికి ఫిర్యాదుచేయడం జరిగింది. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం 21.11.2025 న ఉదయం 07:30 గంటలకు మోయినబాద్-కనక మామిడి మధ్యలో %ూఆ్‌ ్ట్రవ ఖుఎ ఱతీఱజవ ఱఆఆ% (పెంటయ్య హెూటల్) దగ్గర హైదరాబాద్ నుండి చేవెళ్ల వెళ్తున్న కారు (%ు+07 ం% 1203), వేగంగా, నిర్లక్ష్యముగా రాంగ్ రూట్ లో వచ్చి ఫిర్యాదుదారుని హెూండా %ఔ=-ఎ (ూ08 ళీఎ% 8288)ను ఢీకొట్టింది. ప్రమాదంలో ఫిర్యాదుదారుని అత్తమ్మ సుజాత, బంధువు రోజా మరియు డ్రైవర్ వెంకట్ గాయపడ్డారు, వెంకట్ కి తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం మేరకు ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు. రాంగ్ రూట్ లో వచ్చిన వాహనం డ్రైవర్ ఖరీమ్ అక్కడికక్కడే మృతి చెందగా, అదే కారులో ఉన్న లోకేష్ చికిత్స పొందుతూ భాస్కర్ హాస్పిటల్ లో మృతి చెందాడు. బాబు రావుకు తలకు, అఖిల్ కు చిన్న గాయాలు అయ్యాయి. పై విషయం లో పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పోలీస్ వారు తెలిపారు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ బీజాపూర్ హైవేపై ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తాము ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి వచ్చేవరకు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణాలు చేయవలసి వస్తుందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా ఈ రోడ్డును పూర్తి చేయవలసిందిగా అధికారులను కోరుతున్నారు.



## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి కలిసిన రాయుడు

**అనంతపురం, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సేనతో సేనాని ప్రత్యేక సమావేశం సందర్భంగా..మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ తరపున జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి తో మర్యాదపూర్వకంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన నాయకులు రాయుడు ప్రత్యేకంగా భేటీ కావడం జరిగింది. ఈ భేటీలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పార్టీకి సంబంధించి పలు కీలక అంశాలను, కళ్యాణదుర్గంలో జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ పర్యటన గురించి, త్వరలో చేపట్టబోయే జనసేన క్రియాశీలక సభ్యత్వాల గురించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీకి కల్పించే ప్రాధాన్యత గురించి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి తో ప్రత్యేక భేటీలో చర్చించడం జరిగిందన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ప్రజాపోరాటాలకు ప్రేరణ

చైతన్య పరుస్తూ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నుండి దేశాన్ని దక్కించుకునేందుకు చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. ఇంతటి కీర్తి గల సీపీఐ చరిత్ర, త్యాగాలు, పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అమరుల త్యాగాల స్ఫూర్తి మరో వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో పోరాట పటిమతో ముందుకు సాగుదామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరవు, ఎం బాలమల్లేశ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న సహజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు మోడీ సర్కార్ మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తోందని, వారిని ముందుగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి అతిదగ్గరినుండి కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను పతనం చేయాలని చూసిన వారు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారని, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ వ్యక్తులను చంపినా ఉద్యమ శక్తి బ్రతికే ఉంటుందన్నారు. తాము లొంగిపోతామని పదేపదే మావోయిస్టులు చెబుతున్నప్పటికీ తాము విధించిన 2026 మార్చి నెలాఖ గడువునాటికి అంతం చేస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ చంపడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మండిపడుతున్నారు. ప్రక్కనే ఉన్న పాకిస్థాన్తో శాంతిచర్చలకు అంగీకరించిన వారు. మన దేశ పౌరులతో ఎందుకు చర్చలకు ఒప్పుకోరని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరిట సాగిస్తున్న హత్యలపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, దండి సురేష్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సాగుతున్న ప్రచారజాత కొత్తగూడెంతో ముగిసిందని, డిసెంబర్ 26న ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో జరిగే శతవసంత ముగింపు సభను జయప్రధం చేయాలని, ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశవిదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావులు, తరలివస్తున్నారన్నారు. జరగనున్న ఈ వేడుక దేశచరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి అధ్యక్షతన జరిగిన సభలో నాయకులుల కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, చంద్ర నరేంద్ర కుమార్, ఎస్ కె ఫహీమ్, కొమారి హనుమంతరావు, గెద్దాడ నగేష్, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు ఎస్వీ రమణమూర్తి, నెరెళ్ల రమేష్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ పేదింటి ప్రజల కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలను చేపట్టి గృహప్రవేశకార్యక్రమాలు చేయాలని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం గృహప్రవేశాలు చేసి లబ్ధిదారులందరికి యటాపొట్టేలు,పట్టుబట్టలు అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రూమ్ ఇస్తామని మోస పూరిత మాటలు చెప్పి ఇవ్వలేదన్నారు.కానీ ఈ ప్రజాపాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి,బీర్ల అయిలయ్య సహకారంతో ఇందిరమ్మ ఇల్లు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అందెశ్రీ చిత్రాన్ని పెన్సిల్ ఆర్ట్ తో వేసిన - కళాకారుడు మందుగుల శ్రీనివాస్

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** ప్రముఖ కవి ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ ఆశలను స్ఫూర్తిగాతీసుకొని సీనియర్ కళాకారుడు తన కళతో అద్భుతమైన అందెశ్రీ చిత్రాన్ని పెన్సిల్ ఆర్ట్ తో వేసి నివాళులర్పించాడు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మ%శీ%దుగుల శ్రీనివాస్ అనే కళాకారుడు అందెశ్రీ పై తనకున్న అభిమానాన్ని పెన్సిల్ ఆర్ట్ రూపంలో కాగితంపై అందెశ్రీ రూపాన్ని సజీవంగా తీర్చిదిద్దాడు కళా రూపంలో ఆయన చిత్రాన్ని వేసిన మందుగుల శ్రీనివాస్ ప్రతిభను ప్రజలు ప్రశంసిస్తూ అభినందించారు.





## రైతులను ఇబ్బందులు పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడులోని సలాసర్ బాలాజీ కాటన్ మిల్లు దగ్గర పత్తి కొనుగోలు లేక,రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న చండూరు సిఐ ఆదిరెడ్డి,ఇంచార్జీ తహశీల్దార్ నరేష్,మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ ,లు కాటన్ మిల్లును సందర్శించారు..రైతులను , సీసీఐ,మిల్లు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.. మ్యాచర్ వచ్చిన తరవాత , సైట్ రావడం లేదని ఇబ్బందులు పెడుతున్నారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు..రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేయాలని సూచించారు..ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, సీఐ,ఎస్సై,తహశీల్దార్ తో కలిసి మిల్లును పరిశీలించారు..అప్రమత్తంగా ఉండాలని సూచించారు..ప్రతి సారి ఇదే సాకుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని,తేమ పేరుతో కట్ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..దళారుల నుండి ఎలాంటి బుకింగ్ లు లేకుండా మిల్లు యజమానులు కొనుగోలు చేస్తున్నారని,రైతును మోసం చేస్తున్నారని మాజీ సర్పంచ్ మిరియాలు వెంకటేశ్వర్లు మండిపడ్డారు..



# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



**చౌటుప్పల్. నవంబర్ 21. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సర్వీస్ లో ఉన్న ప్రతి టీచర్ టెట్ ప్రవేశ పరీక్ష క్వాలిఫై కావాలని చెప్పడం వలన ఎన్.సి.టి.ఈ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. దానిని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా టెట్ లో మార్పులు చేస్తూ ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ క్వాలిఫై కావాలంటూ టెట్ పరీక్ష విధానంలో కొన్ని మార్పులు చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 2010 సంవత్సరం ఆగస్టు 23న ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ లో ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ అవసరం లేదని మినహాయింపు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. 2010 నుండి 2024 వరకు మినహాయింపునిచ్చి, ఇప్పుడు ఐదు సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారికి తప్ప ,ప్రస్తుతము అందరూ ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ పాస్ కావాలనే నిబంధన పెట్టడం వలన ఇన్ సర్వీస్ టీచర్లలు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . టెట్ విధానములో కూడా 40% మార్కులు ఎస్సీ,ఎస్టీ వారికి , బీసీలకు 50%, ఓసీలకు 60 % శాతం మార్కులతో రెండు సంవత్సరాలలో టెట్ క్వాలిఫై అవుతేనే ఉద్యోగంలో కానీ, పదోన్నతి పొందిన ఉద్యోగంలో కానీ కొనసాగుతారని చెప్పడం జరిగిందని వాపోయారు. అంతేకాకుండా బోధిస్తున్న సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టులోని పాఠ్యాంశాలతో ప్రశ్నాపత్రాలు తయారుచేసి క్వాలిఫై కావాలనడం చాలా విడ్డూరంగా ఉంది. ఇతర ఏ డిపార్ట్మెంట్లలో లేనివిధంగా ఉపాధ్యాయ ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ క్వాలిఫై కావాలనడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంటులో చట్ట సవరణ చేసైనా సరే టెట్ నుండి మినహాయింపు నివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పి. ఎస్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మేడి యాదయ్య , టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. పరమేశం, సీనియర్ టీచర్పాల్గొన్నారు శెట్టి. శ్రీనివాస్ , వెంకటరెడ్డి సార్, బళ్ల.బాలరాజు , అక్బర్ పాషా , మమత,రమాదేవి, ఉమా లు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత:జువ్వి నర్సింహ్మా

**చౌటుప్పల్. నవంబర్ 21. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బద్రి పోషయ్య ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జువ్వి నర్సింహ్మా మృతుడు పోశయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. పోశయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో తన దాతృత్వాన్ని చాటుకున్నారుఆదుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ఊదరి శంకర్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఊదరి నరసింహ, నాయకులు డాకోజి సతీష్, ఐతరాజు శ్రీకాంత్, వల్లబోతు నరేష్, జీడిమడ్ల కొండల్, దాసరి శేఖర్, వల్లబోతు సంపత్, బద్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఐ కి వందేళ్లు

**మూసి ప్రక్షాళన వెంటనే చేపట్టాలి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ100 సంవత్సరాల నిండిన సందర్భంగా నవంబర్ 15 న రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత ఆదిలాబాద్ బాసర నుండి బయలుదేరడం జరిగినది. శుక్రవారం ఉదయం10 గంటలకు వలిగొండ మండల కేంద్రంలోని జాతరావడం జరిగినది. ఈ జాతకి నాయకత్వం కామ్రేడ్ పర్యా పద్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, కామ్రేడ్ వలి ఉల్లా ఖాద్రి ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,డిజి నరేంద్ర ప్రసాద్ రాష్ట్ర రైతు సంఘం ఉప కార్యదర్శి గారల నాయకత్వానికి పూలమాలవేసి వలిగొండ సిపిఐ మండల సమితి ప్రజా సంఘాలు స్వాగతం పలికాయి అనంతరం మండల కేంద్రంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పశ పద్మ మాట్లాడుతూ ప్రజల హక్కులు సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని పోరాటాల ద్వారా అనేక హక్కులను చట్టాలను సాధించుకున్నామని వివరించారు. ఎన్నికల కమిషన్ నుంచి అన్ని సంస్థలను బిజెపి ప్రభుత్వం తమకు అనుకూలంగా లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు దేశంలోని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను విచ్ఛిన్నకరం చేస్తున్నారని అన్నారు, అనేకమైన మేధావులనిపై దాడి చేస్తున్నారని ప్రశ్నించే గొంతులను ఉద్యమకారులను అక్రమ కేసులతో నిర్బంధిస్తున్నారు అని అన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని బూటకపు ఎన్కౌంటర్లు బిజెపి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు రోడ్లపైకి రావాలని అన్నారు. మూసి ప్రక్షాళన చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. డిసెంబర్ 26 న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యానాల



దామోదర్ రెడ్డి, కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు,జిల్లా సహాయ కార్యదర్శి బోలగోని సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,వేషాల అశోక్,ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి,సి పి ఐ ఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, రామన్నపేట మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ,పోచంపల్లి మండల కార్యదర్శి గోడల నాగభూషణ్, నాయకులు ఎలగందుల అంజయ్య,సల్వాద్రి రవీందర్,బాలగోని సత్యనారాయణ, పోలేపాక యాదయ్య, నరిగ యాదయ్య,కట్ల యాదగిరి,సుద్దాల సాయికుమార్, మారోజు నరసిమాచారి,కనక పోయిన ఆంజనేయులు పులిపలుపుల మల్లేష్ మచ్చ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమరుడైన..ఆనంద్

- అనుమానాస్పద స్థితిలో అంబటిపల్లి యువకుడు మృతి
- విషాద ఛాయలు అలుముకున్న అంబటిపల్లి గ్రామం
- ఆనంద్ మరణం కోలుకోలేనిది: మిత్రులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన హైదరాబాదులో చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళితే జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన బాసాని ఆనంద్ (27) హైదరాబాదులోని ఒక ప్రైవేటు హాస్టల్లో ఉంటూ గ్రూప్స్ కి ప్రిపేర్ అవుతున్నాడు. ఇదే క్రమంలో గురువారం అర్ధరాత్రి హాస్టల్ మూడో ఫ్లోర్ నుంచి క్రిందపడి ప్రాణాలు విడిచాడు. దురదృష్టవశాస్తూ కిందపడి మరణించాడా లేదా ఇంకేమైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఆనంద్ మరణంతో అంబటి పెల్లి గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.



# రాజీవ్ స్మారక ఫౌండేషన్ చే ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్.నవంబర్ 21. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ బంగారిగడ్డలో నివాసం ఉంటున్న ఎండి హమీద్ గత 15 రోజుల క్రితం వెల్డింగ్ గ్యాస్ పేలి గాయపడగ రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో 15వేల రూపాయలు ఆర్థిక సాయంను రాజీవ్ స్మారక ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆర్గనైజేషన్ నల్ల నరసింహ, 20వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ లు ఎండి హమీద్ ను పరామర్శించి వారి చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ షాది ఖానా చైర్మన్ షేక్ కరీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కే జానీ బాబు, ఎండి ఎజాస్, మొహమ్మద్ చాంద్ పాషా లు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**రామడుగు, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** రామడుగు గ్రామం లోని. శుక్రవారం రోజున బుడగ జంగాల కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను నుండి సీసీ రోడ్డు కోసం చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం డబ్బులు మంజూరు చేయించడం జరిగింది.... ఇట్టి సిసి రోడ్డు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసుల తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన గోపాల్ రావుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉపసర్పంచి వద్దూరి రాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం, సీనియర్ నాయకులు జెట్టి పెల్లి వీరయ్య పొన్నం మల్లేశం,రాజు,సామి,సత్యం రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, అనిల్,బుడగ జంగాల కాలనీ వాసులు, కనకమల్లు,వెంకటేష్, నరసయ్య. మల్లయ్య, సత్యం, మానుపాటి సుధాకర్, స్వామి,తదితరులు పాల్గొన్నారు





# ఉచిత విద్యుత్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి ? కేతూరి శివన్న

- ప్రభుత్వ రంగ సంస్థల్లో దోబీ పోస్టులు రిక్రూట్మెంట్ చేయాలి? వెంకటేష్

**జోగులాంబ గద్వాల, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి గద్వాల జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న హాజరై మాట్లాడుతూ దాదాపుగా 18 నెలల పెండింగ్ 250 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి సుమారు రాష్ట్రంలోని 73 వేయిల మంది ఇస్త్రీ చేసే రజక వృత్తిదారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో, హాస్టల్లో, వివిధ ప్రభుత్వ శాఖల్లోని దోబీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు డిమాండ్ చేసారు .జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి



తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల నాయకులు పైపాడు సి ఆంజనేయులు, మల్లేష్ , రాఘవేంద్ర, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఇందుగల పాఠశాలలో "పోషణ్ భీ, పఢాయ్ భీ","డ్రగ్స్" పై అవగాహన

- యువత దేశానికి పట్టుకొమ్మలు, దేశ అభివృద్ధికి తోడ్పడాలి
- "బాల్య వివాహాల వాళ్ళ కలిగే నష్టాలు, మానవ అక్రమ రవాణా ,అక్రమ దత్తత"
- స్థానిక అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలము ఇందుగల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దామరచర్ల ప్రాజెక్టు సెక్టార్ స్థానిక అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టి "పోషణ్ భీ, పఢాయ్ భీ", అలాగే "బాల్య వివాహాల వాళ్ళ కలిగే నష్టాలు, మానవ అక్రమ రవాణా ,అక్రమ దత్తత" మరియు" డ్రగ్స్" పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..."పోషణ్ భీ, పఢాయ్ భీ" అంటే "పోషణతో పాటు విద్య. ఇది మిషన్ సాక్షం అంగన్వాడీ మరియు పోషణ్ 2.0 కింద ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య కార్యక్రమం అని అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు.చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందివాలని అన్నారు. అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ నాగమణి, సునంద, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బూరుగు ధర్మారెడ్డి అంతక్రియలలో పాల్గొన్న

- టిఆర్ఎస్ నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి
- టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

**రాజపేట, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నేత బూరుగు ధర్మారెడ్డి అంతక్రియలు శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు బిఆర్ఎస్ నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, మండల పార్టీ అధ్యక్షులు ఎస్ తిరుమలేష్ హాజరై వారి మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్,రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదనా రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, బూరుగు కరుణాకర్ రెడ్డి, తుర్కపల్లి మండల్ సెక్రెటరీ జనరల్ పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల ఆశాజ్యోతి గులాం రసూల్

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి.




**చౌటుప్పల్. నవంబర్ 21. క్రైమ్ మిర్రర్ :** ప్రజా ఉద్యమాలలో గులాం రసూల్ త్యాగాలను మరువలేమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన 10వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ లో సీపీఐ కార్యాలయ%శ్%లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా, 2సార్లు జడ్పీటీసీ గా, ఎంపీటీసీ గా గులాం రసూల్ విశేష సేవలందించారని తెలిపారు.రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వ్యతిరేక ఉద్యమంలో అగ్రభాగాన వేలాది ఎకరాల భూములను కాపాడడంలో రసూల్ పాత్ర మరువలేనిదని కొనియాడారు.రాచకొండ తండాలలో గిరిజనులకు ఆరాధ్యుడుగా రసూల్ నిలిచాడని, ఆయన చేసిన సేవలను గిరిజనులు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజాప్రతినిధిగా ఉంటు అధికారులను మెప్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, ఉబ్బు దర్శన్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ గులాం రసూల్ 10వ వర్ధంతి

**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర మాజీ కంట్రోల్ కమిషన్ చైర్మన్ గులాం రసూల్ పదవ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిన గొప్ప ప్రజా పోరాటాల యోధుడని అన్నారు. రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్, బీడీఎల్ వ్యతిరేక ఉద్యమం, ప్రాజెక్టుల సాధనకై పాదయాత్ర లు ఇలా అనేకమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించి పాలకులను, అధికారులకు ముచ్చమటలు పట్టించి సమస్యలు తీరేవరకు పోరాటం విశ్రమించని గొప్ప యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బాక సంజీవ, బైకని రాజు, కొండూరు స్వామి, సింగపంగ రమేష్, ఉప్పరగౌనిగిరి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు...



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సిపిఐ నేతలు

వైద్యులు అందుబాటులో ఉండాలి

ఆసుపత్రిలో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలి ఆసుపత్రుల్లో ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించాలంటూ సిపిఐ నేతలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, స్టాఫ్ , శానిటేషన్ పరిస్థితులు మందులు సరఫరా తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సందర్శన సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజయ్య మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సమయంలో ఆసుపత్రికి వస్తారు అయితే వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో లేని పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. వైద్యులు నర్సులు టెక్నీషియన్లు అందుబాటులో ఉండాలని కోరారు. రోగులందరికీ శుభ్రమైన నీరు బాత్రూం సౌకర్యాలు మందులు వంటి ప్రాథమిక వసతులు ఉండటం ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా ఆస్పత్రి పాత భవనం మరమ్మతులు సదుపాయాల అభివృద్ధి, 24 గంటల అత్యవసర సేవలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం సేవలందించే వరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామని సిపిఐ నేతలు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం మీద రాజీ పడే ప్రసక్తే లేదని గ్రామాలలో ఉన్న సబ్ సెంటర్లో సేవలను మరింత విస్తృత చాలని వైద్యాధికారిని రవీనను కోరారు. రాత్రి సమయాలలో ఆపదలో వచ్చిన రోగులకు డ్యూటీలో ఉన్న ఆస్పత్రి సిబ్బంది స్పందించి ప్రాథమిక వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, మల్లె మల్లారెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, డైరెక్టర్ ముత్యాల అంజయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు పెంటయ్య, కొండూరు స్వామి, రాజు, ఈద మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యం

రాబోయే స్థానిక ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి....

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్




**చౌటుప్పల్.నవంబర్ 21. క్రైమ్ మిర్రర్ :** గ్రామాల అభివృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యమని రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని చోట్ల సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ సిపిఎం పార్టీ సంయుక్త సమావేశాను శుక్రవారం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎండి జహంగీర్ హాజరై మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికై సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి గత రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధికి కుంటుపడ్డాయని అన్నారు. గ్రామీణ సమస్యలపై సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. మిగతా అన్ని పార్టీలు ఎన్నికల సందర్భంగానే పనిచేస్తారని కమ్యూనిస్టులు ప్రజాప్రతినిధులుగా ఉన్నటువంటి గ్రామాలు నిస్వార్థంగా అవినీతి రైతంగా, నిబద్ధత తోటి, క్రమశిక్షణ తోటి, గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేశారని అన్నారు. స్థానిక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఎండి పాషా, వారు రామేశ్వరి, బండారు నరసింహా, గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండ అరుణ్ కుమార్, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, ధర్మారెడ్డి, ఐలయ్య, జంగయ్య, రాములు,కృష్ణ పాల్గొన్నారు.

## అంతరరాష్ట్ర షోటకన్ కరాటే ఛాంపియన్ సాధించిన దేవరకొండ జె కే ఏ ఐ కరాటే విద్యార్థులు

గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థులకు సత్కారం..

అత్యంత ప్రతిభ కనబరిచి గ్రాండ్ చాంపియన్షిప్ సాధించడం ఎంతో సంతోషం..

కరాటే మాస్టర్ శ్రీను. దేవరకొండ...

**దేవరకొండ టౌన్ నవంబర్ 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** అంతరరాష్ట్ర షోటకన్ ఛాంపియన్ షిప్ 2025 నిర్వహించిన షోటకన్ అసోసియేషన్ ఈ నెల 16న నకరకల్ లో నిర్వహించిన. పోటీలకు గాను కరాటే మాస్టర్ శ్రీను ఆధ్వర్యంలో దేవరకొండ నుండి జె కే ఏ ఐ అసోసియేషన్ విద్యార్థులు పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా దేవరకొండ లో నిర్వహించిన అభినందన సభ లో స్థానిక ఎస్ ఐ రాజు గ్రాండ్ ఛాంపియన్ షిప్ ఫైనలిస్ట్ గా గెలుపొందిన శివరామరాజును అభినందించి కప్ ని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రాజు, కరాటే మాస్టర్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ... కరాటే వల్ల మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెరుగుతుందని విద్యార్థులు ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని నా తోడ్పాటు ఎల్లపుడు ఉంటదని అభినందించారు.ప్రథమ స్థానం గెలుపొందిన వారు సమన్వి, జెనిష, వివాంక్, సాత్విక్, నికిల్,వెన్నెల,దేవ, జయాన్స్ వేదిక్,సారిబ,చైత్రిక ,శాన్విక, త్రిశూల్ , సాయి ప్రశాంత్, అభిష, రాజ్ కుమార్, శివ రామ రాజు, అనంత లక్ష్మీ, అక్షయ,నవాజ్, ద్వితీయ స్థానం లో... హరి దీప్ , హారణ్య ,హాప్య, చరణ్, సాయి వర్ధన్ చారి, సందీశ్వర్ , దినేష్, తృతీయ స్థానంలో అనిల్, సందీప్, అరుష్ , బినీత్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఎక్సజ్ ఎస్ ఐ నర్సింహా,సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజన్, ఆర్ కె ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ, ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయకుమార్, రాజా, కరాటే మాస్టర్స్ వెంకట్, ఆకాష్, అంజి,రఫీ, కబడ్డీ మాస్టర్ చరణ్, జగన్, రాము మరియు విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# బంజారా బిడ్డ కిషన్ నాయక్ పై వస్తున్న దుష్ప్రచారాలను ఖండిస్తున్నాం

- అందరికీ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించే వ్యక్తి కిషన్ నాయక్..
- బంజారా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరిపుల శివ నాయక్...



**దేవరకొండ టౌన్ నవంబర్ 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** బంజారా బిడ్డ కిషన్ నాయక్ పై వస్తున్న దుష్ప్రచారాలు, వార్తల ను ఆవాస్తవాలను, తీవ్రంగా వ్యతిరేకిస్తూ బంజారా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జర్పుల శివ నాయక్, మాట్లాడుతూ... పత్రికా ప్రకటన అనేది న్యాయబద్ధంగా, ఏ ఒక్క వర్గానికి, ఏ ఒక్క రాజకీయ పార్టీ నాయకునికి, కింద పనిచేయకుండా ధైర్య ,సాహసాలతో, పెన్ను ,పేపర్ తోటి ఈ యొక్క సభ్య సమాజానికి మంచి సందేశాలను తెలియజేయాలని కోరుకుంటూ. బాధక సాధకాలు తెలిసిన గిరిజన బిడ్డ ఒక పేద కుటుంబంలో జన్మించి ఆ పేద కుటుంబం యొక్క బాధక సాధకాలను , వేరొక కుటుంబానికి రావద్దనే నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గ, పేద ,ధనిక, కుల మతాల ప్రజలకు అతీతంగా, ఏ మధ్య రాత్రి తన తలుపు తట్టిన వారికి, నేనున్నానంటూ తనవంతుగా, విద్యార్థులకు పై చదువులకై మరియు పేద ప్రజల హాస్పిటల్ ఖర్చుల కై, ఆడపిల్లల వివాహం కై , ఆర్థికంగ పేద కుటుంబాలకై , ఒక అన్నగా , ఒక తమ్మునిగా, సమాజ సేవలో దేవరకొండ ప్రజలకు నేను ఉన్నాను అంటూ భరోసా ఇస్తూ ఒక లంబాడి పేద కుటుంబంలో జన్మించి పేదరికాన్ని దిగమింగుతూ, ఒక్కొక్క మెట్టు ఆర్థికంగాఎక్కుతూ వస్తున్న తరుణంలో తనవంతుగా దేవాలయాలకు మరియు మసీదుకు ,చర్చిలకు ,తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో సేవలను అందిస్తూ ముందు వరుసలో ఉండి నడిపిస్తున్న నాయకుడు. బంజారా బిడ్డలు దేశ సేవలో తమ వంతు పాత్ర పోషిస్తూ సమాజ అభివృద్ధిలో తోడ్పడుతారు. ఇలాంటి మంచి వ్యక్తి కిషన్ నాయక్ పై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవాలని త్వరలో తేలుతుందని బంజారా జన సంఘం నాయకులు ఆశిస్తున్నారు.

# మహేశ్వరం నియోజకవర్గాన్ని మరో పాతబస్తీగా మారుస్తున్న సబితా ఇంద్రారెడ్డి

- మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలకు మా మహేశ్వరం నియోజకవర్గ భూములు ఎందుకు : శ్రీరాములు అందెల

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** హామీ చేసిన అభివృద్ధి పనులన్నీ మధ్యలో ఆపేసి, కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం అవసరం లేని పనులు మాత్రమే మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి చేస్తున్నారని ఆరోపించిన రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో 50 ఎకరాల భూభాగంలో హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని తెలిసి ఆ ప్రాంతాన్ని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మొదటిగా ఆ ప్రాంతంలో ఉన్నటువంటి సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని, పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని, రంగనాయకుల స్వామి ఆలయాన్ని సందర్శించి హిందూ బంధువులు అందరితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక ఆలయాలకు సంబంధించిన భూములు ఉన్నాయని నియోజకవర్గానికి సంబంధం లేని హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనారిటీ స్కూల్‌ను ఇక్కడ ఎందుకు నిర్మిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వానికి చాలానే ఖాళీ స్థలాలు ఉన్నాయని అవన్నీ వదిలి మహేశ్వరంకి వచ్చి ఇక్కడ నిర్మించడం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నియోజకవర్గంలో దేవాలయ భూములను ఇండస్ట్రీలకు నిర్బంధంగా ఇచ్చేసి ఇక్కడి వారికి వాటికి ప్రత్యామ్నాయంగా ఒక్క గజం భూమి కూడా ఇవ్వలేదని, సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయానికి ఇంతవరకు సరైన రోడ్డు సౌకర్యం లేక హిందువుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయే పరిస్థితిని సబితా ఇంద్రారెడ్డి తెచ్చారన్నారు. హిందూ దేవాలయ భూములను పట్టించుకోని ప్రభుత్వం, హామీ చేసిన అభివృద్ధి పనులన్నీ మధ్యలో ఆపేసి, కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం అవసరం లేని పనులు మాత్రమే చేస్తోంది. ఇది మహేశ్వరం ప్రజలపై అన్యాయమని ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణాన్ని అనుమతించమని ప్రభుత్వం వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశమై వారి అభ్యంతరాలను విన్నారు. ఇది నియోజకవర్గం గౌరవానికి, ప్రజల హక్కులపై జరిగిన దాడి అని, మహేశ్వరంలో హిందువుల, దేవాలయాల భూములను రక్షించడం మా బాధ్యత అని, ఈ విషయంపై వెనక్కి తగ్గే ప్రశ్నే లేదని స్పష్టం చేసి స్థానికులకు మనోధైర్యాన్ని అందించారు.



# జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్కు ఎంపిక

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయి టాలెంట్ టెస్టులో నూతనకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి. ధీరజ్, జి. సాత్విక్, డి. చరణ్ తేజ్ ఎంపికయ్యారు. మండల స్థాయిలో ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ బి. రాములు నాయక్ అభినందించారు. ఈనాటి కార్యక్రమంలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు రామలింగా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, షాబుద్దీన్, రాజన్న, ఝాన్సి, మాధవి రాణి తదితరులు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణ జన జాగృతి అభివృద్ధి కి కృషిచేయాలి

- నాయి బ్రాహ్మణ జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పనుంతల బాలకృష్ణ



**హైదరాబాద్, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** నాయి బ్రాహ్మణ జన జాగృతి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయి బ్రాహ్మణ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పనుంతల బాలకృష్ణ అన్నారు. విలేకరులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ హక్కుల సాధన కోసం న్యాయమైన డిమాండ్ల కోసం అందరూ పాటుపడాలని కోరారు. విద్య ఉద్యోగం రాజకీయాలలో వెనుకబడి పోతున్నాము అన్ని విధాలుగా నాయి బ్రాహ్మణుల కు సమాన హక్కులు కల్పించే విధంగా పోరాటాలు చేయడానికి ఈ జన జాగృతి స్థాపించడం జరిగింది. ప్రతి నాయి బ్రాహ్మణ సోదరులు ఈ జన జాగృతి అభివృద్ధికి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు. నాయి బ్రాహ్మణ నాయకులు ఈ జన జాగ్రతిలో భాగస్వాములై పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లా కమిటీ, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేయటం ద్వారా నాయి బ్రాహ్మణ జన జాగృతిని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించటం జరిగింది. అందులో భాగంగా నాయి బ్రాహ్మణ సమస్యల పట్ల అవగాహన ఉండి కులం కోసం పని చేయాలని ఆసక్తి గల వారిని నాయకులుగా తీర్చి దిద్దడానికి నిర్ణయించామని తెలిపారు.

# అమాలి కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన

- కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు-ఎం.డీ రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 21(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపురం, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అమాలి కూలి పని చేసే కార్మికులకు చలికాలంలో ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ గమనించి కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చలికాలంలో కూలినాలి చేసే కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కూలి పని చేసుకుని వచ్చి రాత్రి పడుకునే సమయంలో చలి తీవ్రతకు ఇబ్బంది పడకుండా ఈ దుప్పట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కార్మికులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి




**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు యుక్త వయసులో వచ్చే చెడు వ్యాపకాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను చేరుకొని తల్లితండ్రులకు, గురువులకు చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని నూతనకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో యువ వికాస్ కార్యక్రమంలో విద్యార్థినిలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ పాఠశాల పదవతరగతిలో మొదటి ర్యాంక్ సాధించబోయే విద్యార్థినికి 5000 రూపాయల ప్రోత్సాహక బహుమతి ఇస్తానని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నేషనల్ స్పీకర్ పూర్ణ శశికాంత్, మోటివేషనల్ స్పీకర్ షేక్ నాగుల్ మీరా పాల్గొని మాట్లాడుతూ యువత శారీరకంగా మానసికంగా దృడంగా ఉంటూ యుక్త వయసులో వచ్చే మానసిక ఒత్తిడిని అధిగమిస్తూ గంజాయి, హెరైన్, మత్తు మాదక ద్రవ్యాలకు బానిసలు అవకుండా తమను తాము రక్షించుకుంటూ సమాజాన్ని కాపాడాలని కోరారు. తరువాత విద్యార్థినిలకు సన్మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలను చేరే విషయం పై ఈవెంట్ బేస్డ్ అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నాగం సుధీర్ రెడ్డి, కోఆర్డినేటర్ ఏలేటి నారాయణ రెడ్డి కస్తూర్బా పాఠశాల ఎస్ఓ మాధవి, విజయలక్ష్మి, జ్యోతి,వీరలక్ష్మి, సంధ్యారాణి హారిక, శ్రావని, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు లేనిదే ఈ సృష్టి లేదు: భీమిడి ప్రదీప్ జీ



**చౌటుప్పల్.నవంబర్ 21. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయములో శుక్రవారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు బీమిడి ప్రదీప్ జీ – ప్రణతి, దంపతులు కుమారుడు అభినవ కార్తికేయ, కూతురు హరిణి బాయి, అమ్మ నర్సమ్మ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిడి ప్రదీప్ జి మాట్లాడుతూ.. సకలచర జీవులలో ఆ భగవంతుడు ఉన్నాడని వాటిని మనము కాపాడుకుంటే మానవ మనుగడ కొనసాగు ఉందని అన్నారు. అందుకే ప్రతి మనిషిని ప్రతి ప్రాణిని ప్రేమగా అందరించాలన్నారు. అయ్యప్ప అనుగ్రహం సకలక్షర జీవరాశులపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, చెన్నగోని అంజయ్య గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి, ఉప్పు ఆంజనేయులు, తిరందస్ జగన్నాథం, ఉస్కాగుల నాగరాజు, కుంటల శశికాంత్,పాశం కృష్ణ కొండమడుగు శ్రవణ్, అల్లి కృష్ణ, అమృతం అశోక్, గణేష్, ఎర్ర విక్రమ్, నరహరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ లో ఘనంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

**ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు సమాజానికి తనవంతు కృషి చేయాలి**


**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**కూకట్ పల్లి, నవంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి లోని జేఎన్టీయూహెచ్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు సమాజానికి తమ వంతుగా తిరిగి సహాయం చేయాలని సూచించారు. జేఎన్టీయూ అధికారులతో పాటు పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, నాయకులు ఫణి కుమార్, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, శివా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, నవంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, కైలాష్ కుమార్, అనంతరం ఇరువురి భేటీలో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.





# మీర్పేట్ లో ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 2 అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కాసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గాయత్రి నగర్ చౌరస్తా నాగార్జున స్కూల్ లో 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీ రాములు పాల్గొన్నారు. వందేమాతరం గురించి మాట్లాడిన నాగార్జున స్కూల్ పిల్లలకు భగవద్గీత పుస్తకాన్ని ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర, మాజీ కార్పొరేటర్ మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, కాశీరాం యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, సత్తయ్య యాదవ్,రంగారెడ్డి, మల్లేష్, యువ మూర్చ నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, రజినీ రాజ్పుత్, హైందవి రెడ్డి, రవీంద్ర, జయకాంత్, రాఘవేందర్, మిరియాల శ్రీనివాస్, నిఖిల్, శశి, పవన్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘానికి చేప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలి

**డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గౌడుగు భానుచందర్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సహకార సంఘాలకు ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులు నగదు పంపిణీ చేయాలని డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గౌడుగు భానుచందర్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో శుక్రవారం ప్రపంచ మత్సకారుల దినోత్సవంతో పాటు ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భానుచందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మత్స్య సహకార సంఘానికి ఉచిత చేప పిల్లలు బదులుగా నగదు బదిలీ చేయాలని చెప్పారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య సహకార సంఘం సభ్యునికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొండ్ల ఆంజనేయులు, కార్యదర్శి కావలి మల్లేష్, డైరెక్టర్ గారెల సత్యం, డైరెక్టర్ గౌడుగు మల్లయ్య, గౌడుగు కృష్ణ, అర్చన, అప్పిస పెంటయ్య, గౌడుగు బాలస్వామి, కొండ్ల శ్రీనివాసులు, కొండ్ల జంగయ్య, కొండ్ల కృష్ణయ్య, గౌడుగు రవికుమార్, కొండ్ల పాండు, కావలి సత్యనారాయణ, గారెల శ్రీకాంత్, గారెల రాజు, గౌడుగు ఆదర్శ్, గారెల సంజీవ, కంపిల్ల పర్వతాలు, కంపిల్ల శ్రీను, ఆఫీస మల్లేష్, గౌడుగు రాజు, గారెల అంజి, కావాలి భాను, హరీష్, గౌడుగు శివమణి, తర్నికల్ గ్రామ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదు

- నిలిచిన అభివృద్ధి పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలి
- జెడ్సీకి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి నిలిచిపోయిందని, గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కూడా పూర్తి చేయలేని దుస్థితి నెలకొందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. తొమ్మిది డివిజన్లలో సమస్యలు రోజు రోజుకు పేరుకుపోతున్నాయని, నిధుల మంజూరు విషయంలో జోనల్ కమిషనర్ కూకట్ పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదన్నారు. ఇతర ప్రాంతాలకు ఎక్కువ నిధులు ఇచ్చి తొమ్మిది డివిజన్లు ఉన్న కూకట్ పల్లి కి మాత్రం తక్కువ నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. నిధులు లేక రోడ్లు, నాలాలు , శ్మశానవాటికల అభివృద్ధి నిలిచి పోయిందని సత్వరం పనులు చేపట్టాలని కోరారు. గడిచిన ప్రభుత్వంలో మంజూరైన పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ళు అవుతున్న ముందుకు సాగకపోవడం దురదృష్టకరమని అన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జెడ్సీ ని కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఉన్నారు.

# అయ్యప్ప మాలదారులకు స్టీల్ గ్లాసులు,ప్లేట్లు పంపిణీ



**చౌటుప్పల్.నవంబర్ 21. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో సన్నిధానం అయ్యప్ప స్వాములకు గజం అశ్విన్ కుమార్ -శ్వేత, దంపతులు, వారి కుమారుడు హర్ష , కూతురు సరయు. స్టీల్ గ్లాసులు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్ల వేళల ఉండాలని, ఆయురా ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో,తొర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, మార్గం శేఖర్ యాదవ్, బందారపు శివగౌడ్, అందోజు సన్నిధ్ చారి, బొడిగె భాను గౌడ్, చెరుకు చైతన్య, చందు గౌడ్, తొర్పునూరి సాయి, తొర్పునూరి సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, కళ్యాణ్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ముందుంటా



- రామ్ నరేష్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, నవంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 12లో రూ.50 లక్షల అంచనాతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు, సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను బాగు చేయాలంటూ కమిషనర్ కు వినతి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో రోడ్లు అధ్వానంగా కావడంతో ఈ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ప్రాంతంలోని దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టడమే కాకుండా, అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్ల పనులతో పాటు రోడ్ అభివృద్ధి పనుల టెండర్లు తీసుకున్న వారు వెంటనే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలంటూ బడంగ్పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బడంగ్పేట్ కమిషనర్ సరస్వతికి వినతిపత్రం రూపంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, లక్ష్మినరసింహ, లింగారెడ్డి, ముకిందర్ రెడ్డి, కానచారీ, క్రాంతి, నారాయణ రావు, కృష్ణారెడ్డి, లక్ష్మన్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

# త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, నవంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ కాలనీ లో మంజీరా పైప్ లైన్ లేక త్రాగునీరు సమస్య ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి తెలియచేయగా కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి, సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్రాగునీరు కోసం మంజీరా పైప్ లైన్ నిర్మించే విషయాన్ని ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో మంజీరా పైప్ లైన్ సాంక్షన్ చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, నరసింహులు, ప్రకాష్, సాయిలు, మన్యం, ప్రేమ్, మదన్, నారాయణ, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

